క్లుప్తంగా

వైద్యానికి ఆర్థిక సాయం

టెక్కలి: స్థానిక చిన్నబజార్‌కు చెందిన చింతలపూడి గౌరీ అనే యువకుడికి వైద్యం కోసం పట్టణానికి చెందిన పంగ జనార్దన్ శుక్రవారం తన వంతు సాయంగా రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. తన కుమారుడి జన్మదినం సందర్భంగా సామాజిక కార్యక్రమంలో భాగంగా అభయం యువజన సేవా సంఘం నేతృత్వంలో ఈ ఆర్థిక సాయాన్ని అందించారు.

కిడ్నీ బాధితునికి చేయూత



రాజేష్‌కు సాయమందిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

మందస: దున్నపూరు గ్రామానికి చెందిన తిమ్మల రాజేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ఏజీకే చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం రూ.5వేలు సాయంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మల కృష్ణారావు, ఎంపీటీసీ తెప్పల ఉమాపతి, ట్రస్ట్ అధ్యక్షుడు బొడ్డు చిన్నారావు, సభ్యులు దున్న హరికృష్ణ, ఓంకార్, ధర్మ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనవర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్ పాల్గొన్నారు.

బెంతో ఒరియా కులస్తుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బెంతో ఒరియాలు

కవిటి: దశాబ్దాలకాలంగా కుల ధ్రువీకరణ పత్రాలను అందించడంలో రెవెన్యూ శాఖ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం దారుణమని ఆ కులానికి చెందిన పలువురు ఆవేదిన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కవిటి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు తమకు కుల ధ్రువీకరణపత్రాల మంజూరు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: మండల కేంద్రం సోంపేటలో కార్తీక ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారను. అనంతరం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, ఆలయ ధర్మకర్త బైరి స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన రుద్రాభిషేక మహోత్సవాలు



కుంకుమార్చనల్లో పాల్గొన్న మహిళలు

కంచిలి: కత్తివరంలోని ఉమానీలకంఠేశ్వర ఆలయం ఆవరణలో మూడు రోజులుగా నిర్వహించిన మహామృత్యుంజయ అమృత పాశుపతాస్త్ర రుద్రహవన, సహస్రఘట మహారుద్రాభిషేకం మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజున సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు, బెందాళం శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఆలయానికి రథం బహూకరణ



రథాన్ని బహూకరిస్తున్న గ్రామస్తులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని తేలుకుంచి గ్రామానికి చెందిన విదేశీ వలస కార్మికులు, గ్రామస్తులు సంయుక్తంగా సుమారు మూడున్నర లక్షల రూపాయల విలువైన స్వామి ఊరేగింపు రథాన్ని బహుకరించారు. ద్వాదశి సందర్భంగా దాతలు ఆ రథాన్ని శుక్రవారం ఆనందేశ్వరి, త్రిలోకేశ్వర ఆలయం వద్ద ఆలయ అభివృద్ధి కమిటీకి అప్పగించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

టెక్కలి రూరల్: కార్తీక ద్వాదశి సందర్భంగా శుక్రవారం టెక్కలి మండలంలోని చిన్ననారాయణపురంలో పాలపోలమ్మ తల్లి ఆలయం వద్ద మహిళలు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు.



ఇచ్ఛాపురం రూరల్: అరకబద్రలో బ్రోచర్‌లతో ఎంపీపీ బోర పుష్ప, వైఎస్సార్ సీపీ నాయకులు



నందిగాం: కణితూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కాశీబుగ్గ: 12వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, ప్రజలు



కోటబొమ్మాళి: చిన్నసానలో మాట్లాడుతున్న పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి

జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్

ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని పలువురు ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయాల్లో సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలో ప్రజాప్రతినిధులు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: బొప్పాయిపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త వాణి



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, అధికారులు



పలాస: అమలకుడియాలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



టెక్కలి: బొప్పాయిపురంలోప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త వాణి, మండల కన్వీనర్ హరి, జేసీఎస్ మోహన్, సర్పంచ్ మోహన్‌రెడ్డి



కంచిలి: బొగాబెణి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నేతలు



మందస: అంబుగాంలో పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు



టెక్కలి: పోలవరంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



సోంపేట: బారువ సచివాలయం -2 పరిధిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



కోటబొమ్మాళి: చిన్నసానలో బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ హేమసుందరరావు



సంతబొమ్మాళి: భావనపాడులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు కృపారాణి, జెడ్పీటీసీ వసంతరెడ్డి



ఇచ్ఛాపురం: బెల్లుపడ కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ప్రతి ఇంటికీ సంక్షేమం



పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సంతబొమ్మాళి: రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ హైందవి అన్నారు. గోవిందపురం సచివాలయ పరిధిలో వల్లేవలస, గోవిందపురం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, సర్పంచ్ ఆర్.రామిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, జె.బాబూరావు, ఆర్.ప్రసాద్‌రెడ్డి, ఎం.నర్సింగరావు, ఎం.భాస్కర్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

సోంపేట: ఓటు వజ్రాయుధం వంటిదని, 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ అన్నారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సౌజన్యంతో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.మోహనరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ చిన్నాజీవర్మ, ఎన్ఎస్ఎస్ పీఓలు రామినాయుడు, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నపూర్ణ సేవా సంఘానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న ఆదిత్య కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు

టెక్కలి: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సత్యసాయి నిత్యాన్నపూర్ణ సేవా సంఘానికి టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తన తండ్రి రామారావు జ్ఞాపకార్థం రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆస్పత్రిలో సత్యసాయి సేవా సమితికి చెందిన ఫ్రీజర్ బాక్సులు, కైవల్య రథం భద్రపరిచేందుకు అవసరమైన షెడ్డు నిర్మాణానికి ఈ విరాళం అందించారు. కార్యక్రమంలో సేవా సంఘం పర్యవేక్షకులు ఎస్.జగదీశ్వరరావు, రామారావు భార్య బాలనాగమ్మ, కుటుంబ సభ్యులు సుధారాణి, టి.నాగరాజు, సమితి సభ్యులు వి.ఎల్.నరసింహం, చంటి తదితరులు పాల్గొన్నారు.

బారువ ఉపసర్పంచ్‌గా బత్తుల బాబూరావు



బాబూరావును సన్మానిస్తున్న ఎంపీపీ దాస్

సోంపేట: బారువ మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్‌గా బత్తుల బాబూరావును పంచాయతీ పాలకవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఉపసర్పంచ్ పెద్దింటి రాజు రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో బాబూరావును ఎన్నుకున్నారు. నూతన ఉపసర్పంచ్‌ను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ యర్ర రజనీ సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గురాల శ్రీను, వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పార్టీ నాయకులు భువనేశ్వర్ పాణిగ్రాహి, కర్రిసత్యం తదితరులు పాల్గొన్నారు.



తపస్వీను అభినందిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

టెక్కలి: ఇటీవల కడప జిల్లా కోడూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ తైక్వాండో పోటీల్లో టెక్కలి క్రీడా వికాస కేంద్రానికి చెందిన ఎం.తపస్వీ స్వర్ణ పతకం గెలుచుకుంది. ఈ సందర్భంగా టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్ శుక్రవారం తపస్వీని అభినందించారు. డిసెంబర్ 31 నుంచి 5 వరకు మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు తపస్వీ అర్హత సాధించినట్లు కోచ్ ఎస్.శేఖర్ తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి

ఇచ్ఛాపురం: హిందూ దేవాలయం వద్ద క్రిస్టియన్ కమ్యూనిటీ భవనాల ఏర్పాటుకు స్థలం కేటాయించవద్దని స్థానికులు, స్వాములు కోరారు. ఈ మేరకు శుక్రవారం రామలింగేశ్వరాలయం నుంచి శివస్వాములు, అయ్యప్ప స్వాములు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ దానయ్య

మందస: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. ఉద్దాన గ్రామాలైన నోతువార, బొడ్లూరు, పెద్దలింబుగాం, చిన్నలింబుగాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరునగరి సవరయ్య, కొల్లి మాధవ్, సాలీన లక్ష్మీనారాయణ, బొడ్డు లోకనాథం, జొటియా లోకనాథం, బతకల తివ్వయ్య, సప్ప పొట్టియ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: పురపాలక సంఘంలోని 17వ వార్డు పాతాళసిద్దేశ్వరాలయం మార్గంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.10లక్షలతో రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, పార్టీ నాయకులు టెంక లోకేష్, బొబ్బిలి నరసింహులు పాల్గొన్నారు.

46 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు

పలాస: కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలాస వజ్రపుకొత్తూరు మండలాల్లో నాడు–నేడు కింద 46 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు మంజూరయ్యాయని సీడీపీఓ డి.శార్వాణి చెప్పారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.

సింహాచలంలో ఇచ్ఛాపురం కళాకారుల కచేరీ



గాన కచేరీ చేస్తున్న ధనుంజయరెడ్డి బృందం

ఇచ్ఛాపురం రూరల్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం లక్ష్మీనృసింహ స్వామి పుణ్యక్షేత్రం సింహాచలంలో ఇచ్ఛాపురానికి చెందిన నాట్యబ్రహ్మ అవార్డు గ్రహీత తిప్పన ధనుంజయరెడ్డి బృందం శుక్రవారం నిర్వహించిన సంగీత కచేరీ ఆహూతుల్ని అలరించింది. స్వామి వారి ప్రత్యేక ఉత్సవాలు సందర్భంగా హిందూ ధార్మిక ప్రచార కమిటీ నిర్వహించిన ఈ కచేరీలో గాయనీమణులు, ఆల్ ఇండియా కళా రంగం వైస్ ప్రెసిడెంట్ ధనావతి రెడ్డి, రుక్మిణీ, పటాన రాహిత్యలు గాత్రానికి చలపరాయి వినోద్‌కుమార్ మృదంగం, తిప్పన ధనుంజయరెడ్డి వయొలిన్ కీబోర్డుతో సహకరించారు. కళావేదిక ఇన్‌చార్జి మారుతీరావు, ఆలయ సిబ్బంది, అధికారులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

మందస: సిరిపురం పంచాయతీ సంతతోటలో గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జెమ్స్ వైద్య నిపుణులు కె.లికిత్, సుసిమా, హరిత హాజరై 230 మందికి వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు మార్పు వెంకటేశం, కొంచాడ సురేష్, జగదీశ్‌పండా, ప్రధాన మన్మధరావు, యు.మోహనరావు, పి.మోహనరావు, జెమ్స్ ఏరియా మేనేజర్ రాపాక తిరుపతిరావు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కుపై సమీక్ష



సమీక్షిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని టెక్కలి డీఎల్‌పీఓ ఐ.వి.రమణ, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ హెచ్చరించారు. శుక్రవారం కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత కాలంలో గృహాల రీసర్వే పూర్తిచేయాలని, మరుగుదొడ్ల నిర్మాణాలు, ఇంటి పన్నులను ఆన్‌లైన్ ద్వారా వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ బి.రామారావు, కార్యదర్శులు ఎన్ఎస్ చైతన్య, చాణక్య, బి.హరీష్, ఆర్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: బాల బాలికల రక్షణ మనందరి సామాజిక బాధ్యతని మానవ అక్రమ రవాణా నిరోధకాధికారి ఎస్.కేశవరావు, జిల్లా బాలల రక్షణ కౌన్సిలర్ డి.సీతారాములు అన్నారు. ఆపరేషన్ స్వేచ్ఛ–4లో భాగంగా పూండి, పలాస–కాశీబుగ్గలో అవగాహన సదస్సులు, తనిఖీలు చేపట్టారు. కార్యక్రమాల్లో అసిస్టెంట్ లేబర్ అధికారి విజయ్‌కుమార్, పలాస లేబరు ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, న్యాయవాది వెంకటరావు, కేశవరావు, సీతారాం, గణపతి, బొంపల్లి సునీల్‌కుమార్, పోలీసులు, చైల్డ్‌లైన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు



సబ్ కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో పలు సమస్యలను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి శుక్రవారం టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ దృష్టికి తీసుకువెళ్లారు. హుదూద్ ఇళ్ల కేటాయింపులు, కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలస, చిట్టివలస గ్రామాల్లో భూ సమస్యలతో పాటు మరి కొన్నింటిని వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం, పల్లెనిద్ర కార్యక్రమాల్లో వచ్చిన సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో కార్యకర్తలు జనార్దన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం క్రికెట్ క్లబ్ అభివృద్ధికి కృషి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం క్రికెట్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ క్లబ్ అసోసియేషన్, క్రీడామైదానాల అభివృద్ధి సలహాదారు, మాజీ రంజీ క్రికెటర్ ఎంఎస్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఇచ్ఛాపురంలోని సురంగి రాజా క్రీడామైదానంలో పిచ్‌ను పరిశీలించారు. ఆయనతో పాటు ల్లా క్రికెట్ సంఘం మెంటర్ ఇంతియాజ్ అహ్మద్, కోచ్ కృష్ణమోహన్, ఐసీసీ క్లబ్ కోచ్ గోపి, సభ్యులు అలీమ్‌ఖాన్, భత్తుల వెంకటరమణ, బత్తిన నాగరాజు, సలహాదారులు సరోజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో పలాస విద్యార్థుల ప్రతిభ



కాశీబుగ్గ: ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ, ఖోఖో పోటీలలో పలాస మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎ.మేఘన, ఎం.వర్షిణి, జి.కరిష్మ, డి.లీలావతి ప్రతిభ కనబరిచారని హెచ్ఎం కె.విద్యాధరరావు తెలిపారు. వీరిని శుక్రవారం అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.రాజ్యలక్ష్మి, ఖోఖో కోచ్ బొండాడ తిరుమలరావు పాల్గొన్నారు.